

కలెక్టర్ ను కలిసిన యూటీఎఫ్ నాయకులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కలెక్టర్ గుగులోతు రవి మర్యాదపూర్వకంగా కలిసి ఒకే డైరీ తో స్వాగతం పలికిన టీఎస్ యూటీఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి కె రవికుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలసి ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. మెడికల్ స్పాంజ్ కేసుల్లో తప్పుడు ధ్రువపత్రాలు ఇచ్చే వారిపై కఠినంగా వ్యవహరించాలని వారు కోరారు. అనంతరం వారు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మన్యం అజయ్, కిస్త్యా నాయక్ నాయకులు శంకర్ నాయక్, మీర్జా కలీముల్లా,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ను విజయవంతం చేయండి : ఎంపీడీవో

నవతెలంగాణ -హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో కంటి వెలుగుపై ముందస్తు సన్నాక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ వసంత శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఎంపీడీవో ధనంజయ గౌడ్ తాసిల్దార్ శ్రీనివాసులు హాజరై మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 6న గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ, అంజలి రెడ్డి ,ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, ఆశలు, అంగన్వాడీ, టీచర్లు నాయకులు కేశవులు సురేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నిరాశ మిగిల్చిన కేంద్ర బడ్జెట్

- పాలమూరు -రంగారెడ్డికి జాతీయ హోదా ఏదీ
- ఉపాధికి తగ్గించిన నిధులు
- వైద్య పరిశోధనలు ప్రయివేటుకు...



45 లక్షల కోట్ల బడ్జెట్‌లో పాలమూరుకు ప్రత్యేకంగా దక్కిందేమి లేదు. ఎన్నికల కోసమే బడ్జెట్ రూపొంది ంచినట్లుగా ఉంది. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతలకు జాతీయ హోదా లభిస్తోందని మేధావులు, ఉద్యమ నాయకులు ఆశించారు. తీరా బడ్జెట్ చూస్తే పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా లేదని, కనీసం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కేంద్రం నుంచి ఒక ప్రకటన సైతం రాలేదు. విషయంపై జిల్లా రైతులు, నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉపాధి, వైద్య రంగాలకు సైతం నిధుల లేమితో ఆయా రంగాలు కూనరిల్లే అవకాశాలు ఉన్నాయనే విమ ర్శలున్నాయి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి పాలమూరుతో పాటు రంగారెడ్డి, నల్లగొండ, వికారాబాద్ జిల్లాలకు సాగునీరు హైదరాబాద్‌కు తాగునీటిని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం పాల మూరు రంగారెడ్డిని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రాష్ట్రం ఏర్పాటు సమయంలోనే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.రాష్ట్రం ఏర్పడి తొమిదేండ్లు కావస్తున్నా..ప్రాజెక్టుకు జాతీయ హోదా లభించడం లేదు. కేంద్ర బడ్జెట్ రూ.45 లక్షల కోట్లకు ప్రకటించి అందులో జిల్లా సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమని ఉద్యమ కారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం నీరు గార్చే విధంగా వ్యవహరిస్తోంది. గత బెడ్జెట్ కంటే ఈసారి 30 వేల కోట్లు తక్కువగా కెటాయించారు. అరకొర నిధులు కెటాయించడంతో ఉపాది కూలీలకు పనులు దొరకడం లేదు.దీంతో ఉపాధి హామీ పథకం లక్ష్యమైన వలసలు నివారణ చర్యలు శూన్యంగా మారనున్నాయి. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పరిశోధనలను గాలికి వదలిపెట్టారు.ఈ రంగాన్ని పూర్తిగా ప్రయివేటుకు అప్పగించారు. దీంతో పరిశోదనలు ప్రయివేటు చేయడంతో వైద్యం పేదలకు అందే అవకాశాలు లేవని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో అతిపెద్ద రంగమైన వ్యవసాయం కోసం అరకొర నిధులు కెటాయించారు. రూ. 20 లక్షల కోట్లు ఏమాత్రం సరిపోవు.

తెలంగాణపై పట్ల కపట ప్రేమ

పక్కనే ఉన్న కర్నాటక సాగునీటికోసం 15వేల కోట్లు కెటాయించి తెలంగాణ పట్ల అన్యాం చూపుతున్నారు. ఈ ఏడాదిలో అక్కడ ఎన్నికలున్నాయి. ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బడ్జెట్ పెట్టారనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి కోసం ఎందుకు నిధులు కెటాయించలేదని జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సాగునీటి కోసం అధిక నిధులు కెటాయించి ప్రాజెక్టు పనులు పూర్తి చేయడంకోసం సహకరించాలి. ఉమ్మడి జిల్లాలో కోయిల్‌సాగర్, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టుల నిర్వహణ కోసం సైతం నిధులు ఇవ్వాలి. ప్రకటించిన బడ్జెట్‌ను పున: సమీక్ష చేయాలని పలువురు కోరారు.

'ప్రజల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తా'

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రజల సహకారంతో అధికారుల అండతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఇంచార్జి ఎంపీపీ తిరుపతమ్మ రవి గౌడ్ అన్నారు. ఎంపీపీ కాంతమ్మ రాజీనామా చేయడంతో రాజీనామాను జిల్లా అధికారులు ఆమోదించడంతో బోయినపల్లి ఎంపీటీసీ తిరుపతమ్మ వైస్ ఎంపీపీగా ఉండడంతో నూతన ఎంపీపీ ఎన్నికయ్య వరకు వైసీపీ తిరుపతమ్మకు ఇంచార్జి ఎంపీపీగా నియామక పత్రాన్ని ఎంపీడీవో సాయి లక్ష్మి సీనియర్ అసిస్టెంట్ కిషన్ రావు అందజేశారు. అనంతరం పదవి బాధ్యతలు చేపట్టినంగా శుక్రవారం ఎంపీపీ ఛాంబర్ లో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్‌తో కలిసి విలేకరు సమావేశంలో మాట్లాడారు. కష్టపడి పనిచేసే నాయకులకు గుర్తింపు ఎప్పుడు వస్తుందని నీతిగా నిజాయితీగా ప్రజలు కోసం పనిచేస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా నాకు ఇన్చార్జి ఎంపిపి పదవి బాధ్యతలు చేపట్టినందుకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .8అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, కిసాన్ మోష జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి బిజెపి మాజీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణయ్య శాల్లో పూలమాలతో ఇన్చార్జి ఎంపీపీ తిరుపతమ్మను సన్మానించారు.

5న కవి సమ్మేళనం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆదివారం జిల్లా కేంద్రంలో అఖిల భారత సంఘీభావ శాంతి సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం ముషార నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 05-ఫిబ్రవరి 2023 ఉదయం 10-30 నుండి సాయంత్రం 4-30వరకు కవి సమ్మేళనం -ముషాయిర జరుపుతున్నట్లు వారు తెలిపారు. తెలుగు, ఉర్దూ, హిందీ ఆంగ్లంలో కవులు కవితలు రాసి వినిపించాలని కవులకు విజ్ఞప్తి చేశారు. ప్రపంచం శాంతి,జాతీయ సమైక్యత, సామ్రాజ్యవాద దోపిడి, మత సామరస్యం, భావ ప్రకటన స్వేచ్ఛ, భారత రాజ్యాంగ స్ఫూర్తి, ఆర్థిక అసమానతలు, కుల వివక్షత కుల దురహంకారం,పర్యావరణ పరిరక్షణ/ సహజ వనరుల దోపిడి పర్యావసానం ,,మహిళలు,ఆదివాసులు, దళితులు, మత మైనారిటీలు తదితరుల స్థితిగతులు, ప్రగతిశీల, అభ్యుదయ భావాలు వ్యక్తీకరించే కవితలు. అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ప్రముఖ కవులు హాజరవుతారని వారు తెలిపారు.

ఖేలో ఇండియా తెలంగాణ అథ్లెటిక్స్ టీం కోచ్‌గా కొల్లాపూర్ వాసి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతపల్లి గ్రామానికి చెందిన పసుపుల పరశు రాముడు ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ గా ఎంపికయ్యాడు. 5వ ఖేల్ ఇండియా యూత్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలు భూపాల్ రాష్ట్రంలో ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహిస్తుండగా ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ టీం కోచ్ గా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం నల్గొండ జిల్లా గుండ్లపల్లి డిండి లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ బాలికల క్రీడా అకాడమీలో అథ్లెటిక్స్ కోచ్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎంపిక పట్ల నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు,అధ్యక్షుడు విజేందర్ యాదవ్, ఉపాధ్యక్షుడు బీసమోని బిక్షపతి యాదవ్, కోశాధికారి విజయ్, ఉపాధ్యాయ బృందం, సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

8న స్వరణ్ రెడ్డి వివాహం

రాజాపూర్ : బీఆర్ఎస్ పార్టీ నాయకులు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్ రెడ్డి వివాహ పత్రిక మరియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం రాజపూర్ మండల వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మండల కో-ఆప్షన్ సభ్యులు అల్తాఫ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరహరి, ఆనంద్ గౌడ్, వార్డు నెంబర్ అచ్చయ్య, జిపి కో-ఆప్షన్ సత్తయ్య, రాజాపూర్ విలేజ్ రైతు సమన్వయ అధ్యక్షుడు శ్రీకృష్ణ,మొగలి మైపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆంజనేయులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈనెల 8వ తేదీన శంషాబాద్ విమానాశ్రయంలోని అరేనా లో రాత్రి 9:30 గంటలకు జరగనున్నదని తెలిపారు.నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈనెల 12న కల్వకుర్తి రోడ్డులో జరిగే వివాహవిందు కు ప్రతి ఒక్కరు రావాలని వారు కోరారు.

' జోడో యాత్ర కు సిద్దం కండి '

మహబూబ్ నగర్ :కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న హత్‌సే జోడోయాత్రకు సిద్ధం కావాలని పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. సునీతా రావు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత కలసి నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్ర సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర కరపత్రాన్ని, డోర్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ , సంజీవ్ ముదిరాజ్ , డీసీసీ ప్రచార కార్యదర్శి బెనహర్ , టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాద్రీ తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ మండలాల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు- మనబడి పాఠశాలల ప్రారంభానికి సిద్ధం చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మన ఊరు- మనబడి కింద జిల్లాలో చేపట్టిన పాఠశాల పనుల వేగాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నూతన కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు- మనబడి కింద 291 పాఠశాలలను చేపట్టడం జరిగిందని, వీటిలో మొదటి విడత 32 మోడల్ పాఠశాలలను చేపట్టామని, 20 పాఠశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, గడిచిన 2 రోజుల్లో 4 పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ పనులన్ని పూర్తయిన పాఠశాలలను ప్రారంభానికి సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల తో సమయం తీసుకుని ప్రారంబానికి ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం 2 పాఠశాలలైన ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సివిల్ పనులు పూర్తయిన చోట పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు .ఎఫ్ పి ఓ ల ను ఏరోజుకారోజు జనరేట్ చేయాలని చెప్పారు. మన ఊరు- మనబడి కింద చేపట్టిన పనులన్నింటిని వేగవంతం చేసి ఈ విద్యా సంవత్సరం చివరి నాటికి మొత్తం 291 పాఠశాలలను ప్రారంభించాలని ఆదేశించారు.

కంటి వెలుగు పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ కంటి వెలుగు వైద్య శిబిరాలకు ప్రజలు వచ్చే విధంగా మొబిలైజేషన్ చేయాలని జిల్లా సంక్షేమ అధికారి, డిపిఓ, డిఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ వెలుగు కింద ఇప్పటి వరకు 72,975 మందిని పరీక్షించడం జరిగిందని, 9780 మందికి రీడింగ్ అద్దాలు ఇచ్చామని, 7620 మందికి ప్రెస్క్రిప్షన్ అద్దాలను రెఫర్ చేసినట్లు వివరించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల సమీక్ష సందర్భంగా జిల్లాలో మొత్తం 441 గ్రామపంచాయతీలు, 224 హాబిటేషన్లకుగాను 333 జిపి లు,హాబీటేషన్లకు స్థలాలను ఎంపిక చేశారు.అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్కిన గ్రామ పంచాయతీలు, హాబీటేషన్ లలో తక్షణమే స్థలాలను గుర్తించాలన్నారు. స్థానిక సంస్థలు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ కె. సీతారామారావు, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్, డిఆర్డిఓ యాదయ్య ,డీపీఓ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిని జరిన బేగం, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, జిల్లాఅటవీ శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ చత్రు నాయక్, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ ఇండ్లు ఇవ్వాలి : ప్రజా సంఘాల నాయకులు





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజా సఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల అన్నారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదలందరికీ రెండు పడకల ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. స్థలం ఉన్న వారికిస్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తర్వాత మూడు లక్షలు ఇస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ ఎక్కడ అమలు చేయలేదన్నారు జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం వేలది దరఖాస్తులు ఉన్నాయన్నారు .పట్టణాల్లో గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రజా సభ ఆక్రమణలకు ఆక్రమణల గురవుతున్నాయని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇండ్ల స్థలాల కొరకు పంపిణీ . చేసి వాటిలో ప్రజలకు ఇంట్లో నిర్మించి ఇవ్వాలన్నారు. అసం పూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్నిటిని పూర్తి చేసి తక్షణమే పేదలకు ఇవ్వాలన్నారు. స్థలం ఉన్న పేదలకు అందరికీ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ అల్లిపూర్ లో ఉన్న వడ్డెర వాసులను తీసుకెళ్లి న్యూ మోతీనగర్ . 227 సర్వే నంబర్లులో గుడిసెలు .వేయిం చారు వారందరికీ తక్షణమే 120 గజాల స్తలం కేటాయించి పక్క భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో శంకర్ వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా కోశాధికారి బి. చంద్ర కాంత్ అధ్యక్షులు దిప్లా నాయకుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ ఐద్వా జిల్లా నాయకురాలు పద్మ .వివిధ ప్రజాసంఘాల నాయకులు రాజకుమార్, హనుమంతు, ఆది విష్ణు, తెలుగు సత్తయ్య , శీను,భగవంతు, ఖాదర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.భరత్ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టినరోజు సంబురాలు

- విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం
- అభిమానుల అన్నదానాలు సేవా కార్యక్రమాలు
- 45 మంది అంగన్వాడి టీచర్లు ఆయన నియామకాలు
- 69 లక్షలతో నూతన పాఠశాల ప్రారంభం

జడ్చర్ల : ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కార్యకర్తలు నాయకులు జడ్చర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాలనగర్ మండలం నుంచి స్వాగత ఏర్పాట్లు చేసిన అభిమానులు ప్రతి స్టేజి దగ్గర ఆయనకు కేక్ కటింగ్ నిర్వహించారు. జడ్చర్ల పట్టణంలోని జాతీయ రహదారి సమీపంలో నుండి వ్యవసాయ మార్కెట్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన జన్మదిన కేకును ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శ్వేత లక్ష్మారెడ్డి కుమారుడు స్వరన్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ఇతర నాయకుల సమక్షంలో ఆయన కేక్ కటింగ్ నిర్వహించారు.





45మంది అంగన్వాడీలకు నియామక పత్రాల అందజేత

మండలంలో వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న దాదాపు 45 అంగన్వాడి ఉపాధ్యాయురాల ఆయాల పోస్టుల నియామక పత్రాలను కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు.మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పట్టణంలో దాదాపు 69 లక్షలతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీలకు సైకిల్ పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జడ్పీటీసీ కాట్రావత్ మోహన్ నాయక్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు లచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమగళ్ల నరసింహులు, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, , యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ ,సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో జెండా ఎగురవేయడం ఖాయమని ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంతులకు పాల్పడిన ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పాలమూరు జిల్లా అధ్యక్షులు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రాలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు యాదవ్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి తో కలిసి కేక్ కట్ చేశారు. జడ్చర్లలో నాలుగో సారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు శ్యామ్ సదర్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం టిఆర్ఎస్వి ఇన్చార్జి మామిడి భాస్కర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, బోయిన్పల్లి సర్పంచి నారాయణరెడ్డి, బుచ్చయ్య, ఆచారి, జగన్ గౌడు, రవీందర్, భాస్కరాచారి, రామకృష్ణ, భద్రయ్య, చంద్రయ్య గౌడు, రవి, సైదులు, పాల్గొన్నారు.



భక్తుల క్షేమమే మన కర్తవ్యం : ఎస్పీ



మహబూబ్ నగర్ : జిల్లాలో భక్తుల క్షేమమే మా కర్తవ్యం అని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మన్యంకొండ జాతర బందోబస్త్ నిర్వహించె సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ దేవస్థానంకు ఈ జాతర సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరియు పురుగు రాష్ట్రాలైన కర్ణాటక ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని తెలిపారు. వారి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు వారు తగిన చర్యలు తీసుకుని పటిష్టమైన బంధవస్తును నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. జాతర కోసం సుమారు 300 మంది సిబ్బందిని నియమించామన్నారు. వాహనాలను పార్కింగ్ చేయుటకు బయటకు వెళ్ళుటకు వీలుగా పార్కింగ్ స్థలాన్ని కేటాయించామన్నారు. హైవే పైన విధులు నిర్వహించేవారు ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవలెను తెలిపారు. టర్నింగ్ పాయింట్స్ నందు విధులు నిర్వహించే వాళ్ళు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులు ఎక్కడ కనిపించినా భక్తులకు ధైర్యం వస్తుందన్నారు. చైన్ స్నాచర్స్, జేబు దొంగలని అబ్జర్వేషన్ కోసం మాఫ్టీలో సిబ్బందిని నియమించామని తెలిపారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ని నియమించామని, భక్తుల సౌకర్యార్థం కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నపిల్లలు ఎవరైనా తప్పిపోతే కమాండ్ కంట్రోల్ సంప్రదించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీలు, వెంకటరమణ రెడ్డి, మధు, ఇన్స్పెక్టర్లు, సబ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే నా కుటుంబం: ఎమ్మెల్సీ

నవతెలంగాణ- మహమ్మదాబాద్



ఉపాధ్యాయులే నా కుటుంబమని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ గత 12 ఏళ్ల నుంచి ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నంచర్ల గేట్ పల్లవి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఏడేండ్ల సర్వీస్ ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం అప్పట్లో ఎమ్మెల్సీగా పోటీ చేసి ఉపాధ్యాయుల ప్రాధాన్యత ఓటుతో గెలుపొందడం జరిగిందన్నారు. అప్పటినుంచి నిరంతరం ఉపాధ్యాయల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. పండిట్ , పీఈటి అప్‌గ్రేడేషన్ కోసం పోరాడి ఉత్తర్వులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు చైల్డ్ కేర్ లీవ్, 180 రోజులకు పెంచాలని ప్రభుత్వంతో ఒప్పించానని గుర్తు చేశారు. కొందరు తనపై పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నారన్నారు. మార్చ్ లో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ పిఆర్టియు ఇతర సంఘాల సహకారంతో మహబూబ్‌నగర్,రంగారెడ్డి ,హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు అనంతరం మహమ్మదాబాద్ బాలుర పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "తెలంగాణ పిఆర్టియు" రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర రావు, జిల్లా అధ్యక్షులు దూంకుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మరికంటి బాలరాజ్, అసోసియేట్ అధ్యక్షులు విజయ్ భూషణ్, రామచందర్ రాథోడ్, మండల అధ్యక్షులు విశాల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, సదానంద స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌వీఎస్ లో బిగ్ టాప్ హెల్త్ సర్వీసెస్ ప్రారంభం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ గర్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న ప్రజలకు ఎస్వీఎస్ ఆసుపత్రిలో బిగ్ టాప్ డిజిటల్ హెల్త్ సర్వీస్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మేనేజింగ్ డైరెక్టర్ కేజీరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆస్పత్రిలో బిగ్ టాప్ డిజిటల్ హెల్త్ సర్వీస్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 1998లో మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని ప్రారంభించి జిల్లాలోని అతిపెద్ద ఆరోగ్య నెట్వర్క్ కేంద్రంగా ప్రజలకు సేవలు చేస్తున్నట్లు వారు తెలిపారు. పేద ప్రజలకు వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించేందుకు ఈ బిగ్ తప్పు డిజిటల్ హెల్త్ సర్వీసును ప్రారంభించామని వారు తెలిపారు. ఈ స్కీములో చేరిన వారికి 199 రూపాయలకి అన్ని రకాల ఓపి సేవలు ఇస్తున్నామన్నారు.మహబూబ్‌నగర్ నారాయణపేట వికారాబాద్ వనపర్తి నాగర్ కర్నూల్ గద్వాల జిల్లా ప్రజలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ రెడ్డి, జయరాం రెడ్డి వేణుగోపాల్ వీఆర్వో ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన చాకలి చంద్రమ్మ (50) శుక్రవారం అనారోగ్యంతో తో మృతి చెందింది.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతురాలు చంద్రమ్మ అంతక్రియల కోసం 5000/- రూపాయలను ఆర్థిక సహాయం గా కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు రాములు గారు,రజపురం రంగయ్య,కృష్ణయ్య,యువకులు భాస్కర్ గౌడ్,నరేందర్ రెడ్డి, బిజ్జ శివ,మగ్బుల్,ప్రశాంత్,శ్రీశైలం,నర్సింహ తదితరులు పాల్గొన్నారు

నర్సరీని పరిశీలన

నవ తెలంగాణ హన్వాడ



మండలంలో ని ఇబ్రహీంబాద్ గ్రామంలో డంపింగ్ యా ర్డ్ నర్సరీని పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఎదుగుదలను పరిశీలించారు మొక్కలలో కలుపును ఎప్పటికప్పుడు తీసివేయాలని కూలీలకు సూచించారు ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ ఉపసర్పంచ్ విజయసింహారెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు



ప్లాట్లకు హద్దులు చూపించాలని వినతి

ఆత్మకూర్ : పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో గతంలో మంజూరు చేసిన సర్వే నంబర్ 281,/1, 288/2, నందు 600 ప్లాట్లకు పోజిషన్ చేయించాలని, ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తాహసీల్దార్ సింధుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పీ. శ్రీహరి మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణంలో ఉన్న నిరుపేద , నిరాశ్రయులకు గతంలో 16ఏళ్ల క్రితం ఇందిరానగర్ కాలనీ పక్కన రామన్ పాడ్ రోడ్డు వద్ద ప్రభుత్వ స్థలంలో దాదాపు రూ.600కు పైగా ప్లాట్లు మంజూరు చేశారు. అయినా ఇప్పటివరకు పొజిషన్ చూయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తగు చర్యలు చేపట్టి ఆ స్థలాన్ని కేటాయించి ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వ తరఫున ఐదు లక్షలు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లాల్ మొహమ్మద్, ఆంజనేయులు, శ్రీనివాసులు , బాలకృష్ణ, సీఐటీయూ నాయకులు మహేందర్ , భారతీయుడు పాల్గొన్నారు.

నేడు వనపర్తికి హైకోర్టు జడ్జీ రాక

వనపర్తి : జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం సముదాయానికి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జీ, రాష్ట్ర హైకోర్టు జడ్జీ సూర్యపల్లి నంద, వనపర్తికి చెందిన న్యాయమూర్తి దేవరాజు నాగార్జునలు విచ్చేస్తున్నట్లు న్యాయవాదుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు వనపర్తి కోర్టు ఆవరణలో వనపర్తి, గద్వాల జిల్లాలకు చెందిన న్యాయ మూర్తు లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా న్యాయస్థానం నూతన భవనంలో మహిళా న్యాయవాదులకు ప్రత్యేక బార్, అలాగే కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభిస్తారని, కక్షిదారులు కేసు వివరాలు ఆన్లైన్లో తెలుసుకునేందుకు హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తారని భరత్ కుమార్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తకోట మండల కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామని ఇండ్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం కొత్తకోట మున్సిపల్ కేంద్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. పట్టణంలో ఇండ్లు లేనివారు వెయ్యి కుటుంబాల దాకా ఉన్నాయని అద్దె ఇంట్లో ఉంటూ కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు బ్రహ్మంగారి గుడి దగ్గర బీడీ కార్మికులకు 121 మందికి రెవెన్యూ అధికారులు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని నేటికీ ఇండ్లు నిర్మించేందుకు సరైన స్థలాలు చూయించలేదని ఆరోపించారు. వెంటనే ప్రజా ప్రతినిధులు స్పందించి పేదలైన వారిని గుర్తించి ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, నరసింహులు ,సాయి, ఫజల్, ఫక్రుద్దీన్, మల్లేష్, మద్దిలేటి, వెంకటేష్, సాయి కుమార్, అనంతమ్మ, లక్ష్మి, జయలక్ష్మి, పార్వతి, వెంకటమ్మ, పుష్ప, ఈశ్వరమ్మ, రేష్మ బేగం, మైముదా బేగం పాల్గొన్నారు.

ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా

వనపర్తి : అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ భూముల్లో ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రకటించిన నిధులు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు, జిల్లా నాయకులు పరమేశ్వరచారి, సాయిలీల, ఏ. లక్ష్మీ, డీ. కురుమయ్య, గంధం మదన్, పాల్గొని ప్రసంగించారు. అనంతరం తాహసీల్దార్ రాజేందర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ సంఘాల కార్యకర్తలు, నాయకులు బాలు, జ్యోతి , తెలంగాణ రైతు సంఘం నాయకులు, ఐద్వా నాయకులు కవిత, రేణుక, డీవైఎఫ్ఐ నాయకులు మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

పెబ్బేరు : పేదలకు డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డీ. బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పెబ్బేరు మండల్ కేంద్రంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. ఖాళీ స్థలాలు ఉన్న పేదలకి రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 9న ఇందిరాపార్క్ దగ్గర వేలాది మందితో ధర్నా నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శాంతమూర్తి, వ్యవసాయ కమిషన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. దేవన్న, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు రంజిత్ , రాజు, కృష్ణ, హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఆంజ నేయులు, నాయకులు రాజు, గంగాధర్, బాలకృష్ణ , రైతు సంఘం జిల్లా నాయకులు ఆర్ భాస్కర్ , ఆశ వర్కర్లయూనియన్నాయకులుగోవిందమ్మ, శివలీల, సుగుణ పాల్గొన్నారు.

రూ. 5 లక్షలు ఇవ్వాలి

వీపనగండ్ల : ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకుంటున్న వారికి ఐదు లక్షలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రైతు సంఘం, సీఐటీయూ , ఎస్ఎఫ్ఐచ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసీల్దార్ లక్ష్మీకాంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 14 గ్రామపంచాయతీలో ఇండ్లు, ఇంటి స్థలాలు లేక వందలాదిమంది నిరుపేదలు గుడిసెలు వేసుకుని చిన్నచిన్న ఇండ్లలో రెండు మూడు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు ఐదు లక్షలు, ఇంటి స్థలాలు లేని వారికి డబుల్ బెడ్రూం నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ , నవీన్ , రైతులు వెంకటయ్య , వెంకటరెడ్డి , రాములు , అనంతమ్మ పాల్గొన్నారు.

తాహసీల్దార్‌కు వినతి

పెద్దమందడి : ప్రజాసంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో బాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, పెద్దమందడి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాహసీల్దార్ సంధ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయకార్మిక సంఘం నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ఇంటి స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని,ఇంటి స్థలం లేనివారికి 150 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ,ధర్నా చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్, ఆంజనేయుడు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు మరియు గోవిందమ్మ రామచంద్రయ్య రాములమ్మ పాల్గొన్నారు.

మిషన్ భగీరత కార్మికుల వేతనాలు పెంచాలి

అమరచింత : మిషన్ భగీరథ కాబినిటీ సప్లై వేతనాలు పెంచాలని కార్మికులు ఉద్యమించాలని మిషన్ భగీరథ తాగునీటి సప్లై లో పనిచేస్తున్న కార్మికులు రఘు, సత్య రెడ్డిలు కోరారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికీ మిషన్ భగీరథ నీటిని సప్లై చేసే పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.తమ వేతనాలు పెంచి ప్రతినెల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత, 20 శాతం బోనస్ , సేఫ్టీ పరిసరాలు, గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు.పీఫ్,ఈఎస్ఐ నేరుగా డిపార్టుమెంటే జమ చేయాలన్నారు. మిషన్ భగీరథ నేరుగా జీతభత్యాలు చెల్లించి పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి 6న హైదరాబాదులో ఇందిరా పార్కులో మహాధర్నాజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, పేరేష్, రాము పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

వీపనగండ్ల/ పెద్దమందడి : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కథలప్ప, డాక్టర్ వంశీకృష్ణలు సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో రెండో విడుత కంటివెలుగు కార్యక్రమంపై వైద్య సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. అలాగే పెద్దమందడి మండలంలోని పామిరెడ్డి పల్లిలో కంటివెలుగు కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి, సర్పంచ్ సిద్దయ్య ప్రారంభించారు. అవసరమైన వారికి కంటే అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించ నున్నట్లు వివరించారు.ఆయాకార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్ ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు,అంగన్‌వాడీ కా ర్యకర్తలు, పామిరె డ్డిపల్లి ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి. గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు నాగేంద్రం, ఎంపీటీసీ ,వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఎంపీడీవో అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు

నవతెలంగాణ - వనపర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో దళితవాడలోని కర్రెమ్మగుడి సెంటర్ దగ్గర సీపీఎం నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు,సీపీఎం వనపర్తి పట్టణ నాయకులు గంధం మదన్ ప్రసంగిస్తూ కేంద్ర బడ్జెట్ పేదల సంక్షేమ పథకాలకు కోత విధించిందన్నారు. ఉపాధి హామీకి రూ.30 వేల కోట్లు, ఆహార సబ్సిడీకి రూ. 9,000 కోట్లు, గ్యాస్ సబ్సిడీ తగ్గించిందన్నారు. రూ.45 లక్షల కోట్ల బడ్జెట్లో 12 లక్షల కోట్లు ఎంపీల పేరుతో కార్పొరేట్లకు రుణాలు మాఫీ చేసిందని విమర్శించారు. ఎరువుల సబ్సిడీకి రూ.50 వేల కోట్లు , పెట్రోల్ సబ్సిడీ రూ.680 కోట్లు తగ్గించారన్నారు. మధ్యాహ్న భోజనం పథకానికి రూ.1200 కోట్లు పెట్టారని, పీఎం కిసాన్ రూ.8000 కోట్లు తగ్గించారన్నారు. ఎస్సీలకు 16 శాతం జనాభా ఉంటే కేవలం 3.5% ఎస్సీలు ఎన్ని శాతం ఉంటే 2.7 మాత్రమే నిధులు కేటాయించాలని విమర్శించారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు గట్టయ్య, డీ బాలరాజు, శేషయ్య, బాలపీరు, నారాయణ, జి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి దక్కని ప్రాధాన్యత

2023-24 వ్యవసాయ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నష్టం కలిగేలా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను ప్రకటించిందని వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రతులను నిరసన తెలుపుతూ దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడ్జెట్ 2023-24ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో వ్యవసాయ రంగానికి నిధులు పెద్ద ఎత్తున కేటాయించామని, సేంద్రీయ వ్యవసాయంలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉన్నామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటిం చారన్నారు. 2023 బడ్జెట్‌లో ఉన్న పద్దులను రివైజ్డ్‌లో తగ్గించారన్నారు. ఆ ప్రాతిపదికన 2023-24కు బడ్జెట్ కొంత పెంచినట్టు చూపారని,వాస్తవానికి వ్యవసాయ బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ రూ. 71,379 కోట్లు, ఇతర ఆర్థిక సంస్థలకు రూ. 21,050 కోట్లు, ఉత్తర రాష్ట్రాలకు సహాయంగా రూ.11, 552.35 కోట్లు, రాష్ట్ర లకు 8,326.57 కోట్లు కేటాయింపులు చూపారన్నారు. ఈ పథకాలు తొలగిస్తే వ్యవసాయ రంగానికి కేటాయింపులే లేవన్నారు. గత బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి వడ్డీమాఫీ, కిసాన్ సమ్మాన్, ఫసల్‌బీమా, మార్కెట్ జోక్యం పథకం, పంటల సంవర్ధనకు స్పష్టంగా కేటాయింపులు చూపారన్నారు. ఈ సారీ బడ్జెట్‌లో స్పష్టమైన వివరాలు ఇవ్వకుండా పంటల సంవర్ధన పేరుతో, ఆర్థిక సంస్థల పేరుతో పెద్ద మొత్తాలు కేటాయించారన్నారు. కిసాన్ సమ్మాన్ యేటా రూ.6,000 లకు మరో రూ.2,000లు అదనంగా ఇస్తు న్నానని ప్రకటించిన మోడీ అందుకు తగిన కేటాయింపులు బడ్జెట్‌లో చూపలేదన్నారు. రాబోయే ఎన్నికలకు ఉపయో గపడే బడ్జెట్‌గా దీనిని రూపొందించినప్పటికీ వ్యవసాయ రంగానికి 2022-23 బడ్జెట్ కేటాయింపుల్లో రూ.1,24,000 కోట్లకు బదులు రాబోయే సంవత్సరం రూ.1,17,489 కోట్లకు తగ్గించారన్నారు. ఈ బడ్జెట్ వ్యవసాయ ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచదన్నారు. 6.35 కోట్ల ఎకరాలలో హార్టికల్చర్ వేసినప్పటికీ వాటికి తగిన నిధులు కూడా కేటాయింపులో చూపలేదన్నారు. 2022-23 సంవత్సరానికి వరి పంట విస్తీర్ణం 1.5 కోట్ల ఎకరాలు తగ్గిందన్నారు. ఏటా పండుతున్న 12 కోట్ల టన్నుల బియ్యం ఈ సంవత్సరం 10.5 కోట్ల టన్నులకు పడిపోయినట్లు ముందస్తు అంచ నాలు చెప్తున్నాయన్నారు. పశుసంవర్ధక శాఖ బడ్జెట్‌లో గత బడ్జెట్‌పై 400 కోట్లు మాత్రమే పెంపుదల చేశారన్నారు. గత బడ్జెట్‌ను రివైజ్డ్‌లో రూ.800 కోట్లు తగ్గించారన్నారు.





పశు సంవర్ధనకు రూ.2,650 కోట్లు మాత్రమే కేటాయింపు చేశారన్నారు. పాల అభివృద్ధికి రూ.849 కోట్లు కేటాయించా రని, గత బడ్జెట్‌లో రూ. 837 కోట్లు కేటాయించారన్నారు. నేడు పాల ఉత్పత్తిపై, చేపల పరిశ్రమపై కోట్లాది మంది ఆధారపడి ఉండడమేగాక, పౌష్టికాహారంగా ఉపయోగపడే ఈ ఉత్పత్తులను విస్తృతంగా పెంచాలన్నారు. 70 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని, దళిత, గిరిజన, మైనార్టీ, బిసి వర్గాలలో 5 సంవత్సరాలలోపు పిల్లలు పౌష్టికాహార కొరత వల్ల నేటికి ఎక్కువ మంది మరణిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. భారత దేశ ప్రజ లను పౌష్టికాహార లోపానికి గురి చేసి కార్పోరేట్ల లా భాల కోసం ఎగుమతులు చేస్తున్నదన్నారు. అందుకు అను గుణంగా బడ్జెట్‌లో కోతలు విధించారన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పున పరిశీలిం చుకొని వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయిం చాలన్నారు. కార్యక్ర మంలో రైతు లు రవి జనంపల్లి మహేష్, నరేష్, తెల్లరా ళ్లపల్లి అయ్యన్న, అమ్మాయిపల్లి రమేష్, చంద్రయ్య, చిట్యాల కృష్ణయ్య, గోపాల్, వెంకటన్న, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పెద్దపీట వేయాలి..

రాష్ట్ర బడ్జెట్లో మహిళల సాధికారికతకు, స్వయం ఉపాధికి, రుణాలపై వడ్డీ రాయితీకి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. కళావతమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 6న ఆర్థిక మంత్రి మంత్రి హరీష్ రావు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలు తీసుకున్న బ్యాంకు రుణాలకు వడ్డీ రాయితీ ఇవ్వటం లేదన్నారు. ప్రతి ఏటా రుణ మొత్తం పెంచుతున్న వడ్డీతో కూడిన రుణాలను తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. ఈ బడ్జెట్లో వడ్డీ రాయితీకి నిధులు కేటాయించాలి అన్నారు.

పేదలకు అందని ద్రాక్షలా బడ్జెట్

ఆత్మకూర్ : పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్ పేద ప్రజల అందని ద్రాక్షల ఉందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంతా జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.45,030,097 కోట్ల బడ్జెట్ పేద ప్రజలు, రైతులు, కార్మిక వర్గానికి నష్టం వాటిల్లేవిధంగా ఉందన్నారు. పెట్టుబడిదారులు, ధనవంతులకు ఉపయోగపడే బడ్జెట్గా ఉదని అన్నారు . బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి ప్రతిపక్ష పార్టీలైనా రాష్ట్రాలకు తక్కువగా నిధులు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగులను నమ్మించి మోసగించిందన్నారు. కొత్తగా తెచ్చిన రైతు చట్టాల వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతన్న కు బడ్జెట్ తగ్గించి రైతు చట్టాలను సమగ్రంగా రద్దు చేస్తామని బడ్జెట్లో ఉసే లేకుండా ప్రవేశ పెట్టిందన్నారు. ఎస్సీ ,ఎస్టీలను ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న రంగారెడ్డి ,పాలమూరు ప్రాజెక్టుగాని కాళేశ్వరం ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించకపోవడం దారుణమని అన్నారు . మొత్తం మీదా ఈ బడ్జెట్ పేద, మధ్యతరగతి వర్గాలకు నిరాశ కలిగించిందని పేర్కొన్నారు. ఉపాధి భద్రత లేని బడ్జెట్ గా రైతన్నకు భద్రత లేని బడ్జెట్, కార్మిక వర్గానికి కష్టాలను తెచ్చి పెట్టేందుకు కేంద్ర బడ్జెట్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు, యేదుట్లకురుమయ్యా, వెంకటయ్య, సుబ్బయ్య గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్

మండలకేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ మాట్లాడుతూ 2023 పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇటీవ విద్యా, విద్యార్థి సంస్థల డిమాండ్లను విస్మరిం చినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు అభిప్రాయడ్డారు. విద్యార ంగానికి ఈ బడ్జెట్లో నిర్దిష్ట ప్రకటన చేయలేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.బడ్జెట్లో విద్యారం గానికి అంచనా మొత్తం 2.64శాతం కేటాయింపు చేస్తే ఈ బడ్జెట్లో 2.50/ కి తగ్గిందన్నారు. జాతీయ విద్యా మిషన్‌కు రూ. 600 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్ నుంచి రూ. 826 కోట్లు కేటాయింపుచేశారు.ప్రస్తుతం ఈ బడ్జెట్లో దా ని ప్రస్తావనే లేదు. ఒకటో తరగతి చేరిన విద్యార్థుల్లో దాదా పుసగం మంది ఉన్నత విద్యలోనే విద్యను మానేస్తున్నారు. భారతీయ విద్యార్థుల సంఖ్య ఇప్పటికే 30శాతం కంటే తక్కువగానే ఉందన్నారు.దేశంలో ఉన్నత విద్యా కొత్త కళాశాలలో విశ్వవి ద్యాలయాలు ప్రతి ప్రాంతంలో మెరుగైన సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ఉచిత స్టడీ మెటీరియల్ హాస్టల్లో సరైన మధ్యాహ్న భోజన పథకం తదితర వాటితో సహా అణగారిన విద్యార్థుల కోసం మరిన్ని నిధులు అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కొత్త విద్యా సంస్థల ఏర్పాటు ప్రస్తావన లేదని, కేంద్రీయ విద్యాసంస్థల అభివృద్ధికి బడ్జెట్ నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భాను, ప్రణయ్ ,రోహిత్ ,దుర్గాప్రసాద్, భాను , వెంకట్ పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి : కలెక్టర్

వనపర్తి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఐడీ ఓ సీ సమావేశ మందిరంలో కంటివెలుగు కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 28 టీంలు రెండు బఫర్ టీంలు పనిచే స్తున్నాయని అధికారులు కలెక్టర్కు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసపత్రి పై సమీక్ష నిర్వహించి రోగులు బయటకు వెళ్లకు ండా ప్రభు త్వ ఆసుపత్రిలోని పరీక్షలు నిర్వహించుకునేలా వైద్యులు సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ, సర్జరీలపై డాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. ఆసుపత్రిలో తాగునీరు, విద్యుత్‌పై కలెక్టర్ అడిగారు. ఆసుపత్రి భవనం ఆపరేషన్ థియేటర్లపై కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం మాతా, శిశు ఆసపత్రి పై సమీక్షించి రోజుకు ఎన్ని కాన్పులు జరుగుతు న్నాయని వైద్యులను ప్రశ్నించారు. ఆక్సిజన్ ప్లాంట్ పై ప్రపోజల్ తయారు చేసి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. డీఎంహెచ్ఓ రవిశంకర్, మెడికల్ కళాశాల అధికారిని సున ందిని. ఏట సాయినాథ్ రెడ్డి, డాక్టర్ సౌభాగ్య, డాక్టర్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలి : సీఐటీయూ నాయకులు



అమరచింత : దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బీ. వెంకటేష్,, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్, ఐద్వా జిల్లా నాయకురాలు అనంతమ్మలు డిమాండ్ చేశారు.శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏ బుచ్చన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సెప్టెంబర్ ఆరో తేదీ నుంచి ఈరోజు వరకు 148 రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు గతంలో పట్టాలిచ్చిన పేదలందరూ కలిసి దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అయినా ఇప్పటివరకు ఏ అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. పట్టాలు ఉన్న లబ్ధిదారులు మాకు పొజిషన్ హద్దులు చూపించి ఇండ్ల స్థలాలు ఇచ్చి మాకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని దుంపాయి కుంట నుంచి తాహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. 75 గజాలు ఉన్న ఖాళీ స్థలం ఇంటి నిర్మాణం చేస్తున్న వారిని గుర్తించి మున్సిపాలిటీ కేంద్రంలో ఆన్లైన్లో ఉచితంగా వారి పేర్లు నమోదు చేయాలని నిబంధనను అధికారులు పాటించాలని డిమాండ్ చేశారు. వారసత్వంగా వచ్చిన ఇంటి మార్పిడి తక్కువ దారులను మున్సిపాలిటీలలో సర్వే చేసి మున్సిపల్ ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ శివారులోని స్మశాన వాటిక దగ్గర పట్టాలు ఇచ్చినటువంటి లబ్దిదారులకు కరెంటు సౌకర్యం నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ముఖ్యంగా దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకున్న లబ్ధిదా రుల ఇబ్బందులను పరిస్థితులను అర్థం చేసుకొని వారికి న్యాయం చేసేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. సీపీఎం పార్టీ వీరికి అండగా ఉందని, వారికి న్యాయం జరిగేంత వరకు ఎన్ని పోరాటాల కైనా సిద్ధంగా ఉందన్నారు. ఈ ధర్నాకు స్పందించకపోతే తొమ్మిదవ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్‌లోవేల మందితో ధర్నా నిర్వహించ నున్నట్లు హెచ్చరించారు. అనంతరం తాహసీల్దార్ షేక్ చాంద్ పాషాకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంద జేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యపై గతంలో ఉన్న కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ప్రస్తుత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాకి శ్రీను ,బెక్కెం కురుమన్న, సుధాకర్, వెంకటన్న, హనుమంతు ,శ్రీనివాసులు, రాములు, మాణిక్యమ్మ వసంత, లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

వీపనగండ్ల : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు డాక్టర్ వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆస్పత్రిలో కాన్పు చేయనున్నట్లు తెలిపారు. పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన శిరీషకు కాన్పు చేసినట్లు పేర్కొన్నారు. తల్లీ, బిడ్డలు సురక్షితంగా ఉన్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లివేలు ఖర్చు చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేసుకో వాలన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి : జూనియర్ సివిల్ జడ్జీ



వనపర్తి : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా న్యాయ సేవాధికారి, జూనియర్ సివిల్ జడ్జీ రజిని పేర్కొన్నారు. శనివారం నిర్వహించనున్న ప్రపంచ క్యాన్సర్ వ్యాధి దినోత్సవం కార్యక్రమం పై ఆరోగ్యశాఖ అధికారులు , కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 4, 2000 సంవత్సరం నుంచి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. శరీరంలో ఏ చిన్న తేడాలు కనిపించినా, ఎక్కువగా అలసిపోవడం, శరీరంలో ఏదైనా ప్రాంతంలోపల వాపు లేదా గడ్డలు రావడం పనిచేయకుండానే నిరసించి పోవడం, సాధారణ జీవక్రియల్లో తేడాలు కనిపించినపుడు వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. క్యాన్సర్ బాధితుల్లో ఒకటి నుంచి మూడు స్టేజీల వరకు సాధారణ ఆరోగ్యవంతుల మాదిరిగానే కనిపిస్తారన్నారు. నాలుగవ స్టేజ్ లో గుర్తించే వారికి చికిత్స కష్టమై ఆయుష్షు పూర్తిగా తగ్గిపోతుందన్నారు.కార్యక్రమంలో వనపర్తి ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య గౌడ్, క్యాన్సర్ కీమోతెరపి డే కేర్ సెంటర్ డాక్టర్ మాడుగుల రాగిణి, శ్రీ సాయి రెడ్డి జిల్లా ఎన్సీడీ సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎన్ పి డి సిబ్బంది, పాలియేటివ్ టికెట్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఫిజియోథెరపిస్ట్ లు పాల్గొన్నారు.


వ్యక్తి మృతి

పెద్దమందడి : మద్యం మత్తులో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దమందడి మండలంలోని అమ్మపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. అమ్మపల్లి గ్రామ సమీపంలో ఉన్న తండాల్లో యదేచిగా నాటు సారా , గ్రామంలో విపరీతమైన బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడంతో గ్రామంలోని యువకులు, గ్రామస్తులు వేలాపాల లేకుండా మద్యానికి బానిసై అనారోగ్యం పాలవుతూ మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన దేశి నరేష్ (35) మద్యానికి అలవాటు పడి అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందాడని తెలిపారు. అబ్కారి శాఖ అధికారులు మద్యం, సారాయి తయారీ దారులకు, మద్యం అమ్మేందుకు బెల్ట్ షాప్‌ల వారికి అనుకూలంగా ఉంటున్నారని ఆరోపిస్తున్నారు.

తోమాలపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

పెబ్బేరు : మండలంలోని తోమాలపల్లిలో ఫిషరీస్ కాలేజీ ఆధ్వర్యంలో ఎఫ్ఐడబ్ల్యూఈపీ విద్యార్థులు వారంరోజుల పాటు ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభించారు. ఫిషరీస్ కాలేజీ బృందం ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఆవుల శైలజకురుమూర్తి, జెడ్పీటీసీ పెద్దింటి పద్మ వెంకటేష్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయినాథ్, సర్పంచ్ అరుణమధు, ఎంపీటీసీ లావణ్య మొగులన్న , జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, రైతు సమన్వయ సమితీ అధ్యక్షుడు ధర్మారెడ్డి, మన్నెం, అసోసియేట్ డీన్ డాక్టర్ డీ నాగలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెబ్బేరు అసోసియేట్ డిన్ నాగలక్ష్మి తోమాలపల్లి దత్తత గ్రామంలో వాలంటీర్లు నిర్వహిస్తున్న ఈ శిబిరం, కార్యకలాపాలపై విద్యార్థులు, రైతులు, చురుగ్గా పాల్గొని 1-3 సంవత్సరాలలో మత్స్య కార్యకలాపాలలో జ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. వ్యక్తిత్వ వికాసంలో ఎన్ఎస్ఎస్ పాత్ర ..

తోమాలపల్లి గ్రామంలో 50శాతం మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని, ఈ కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ఉపాధి మెరుగుపడుతుందని తోమాలపల్లి సర్పంచ్ అరుణమధు, ఎంపీటీసీ లావణ్యమొగులన్న తమ గ్రామాన్ని ఎంపిక చేసినందుకు కళాశాల బృందాన్ని అభినందించారు. డాక్టర్ శ్రీను సారు %డ చీూ% విద్యార్థిని విద్యార్థులు అందరూ రైతులకు అక్కడికక్కడే ఫిష్‌ప్లేట్, ఫిష్ పికిల్ , ఫిష్ ఫ్రై,తయారీకి సంబంధించిన పద్ధతులను ప్రదర్శించి గ్రామంలో ప్రజలందరికీ తయారు చేసిన వంటకాలను తినిపించారు.కార్యక్రమంలో రహత్ అలీ, మోహన్, యువకులు, రైతులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి మున్సిపాలిటీలో అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ మున్సి పాలిటీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ఇండ్లు పంపిణీ చేయలేదని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటనలకే పరిమితం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయడమే కాకుండా సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి 3 లక్షల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, బాల్‌రెడ్డి, బాలస్వామి, జగన్ పాల్గొన్నారు.



ఆటల పోటీలు ప్రారంభం

నవతెలంగాణ - తిమ్మాజీపేట



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ విద్యార్థులను పరిచయం చేసుకొని కబడ్డీ షాట్ పుట్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్వహించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకన్న అన్నపూర్ణ వెంకటయ్య ,జయలక్ష్మి శోభారాణి విద్యార్థులు ఉన్నారు.

ఎమ్మెల్సీ నారాయణరెడ్డికి భూ నిర్వాసితుల వినతి

నవ తెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని చేర్యాల్ గ్రామ కెఎల్‌ఐ డి82 కాల్వ భూ నిర్వాసితులు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ సర్పంచ్ రేవతి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.భూములు కోల్పోయి నష్ట పరిహారం రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని భూ నిర్వాసితులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం నుండి టోకెన్ నెంబర్ వచ్చిందని నష్టపరిహారం ఇప్పించాలని ఎమ్మెల్సీకి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి త్వరగా నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు యాదయ్యా , నరసింహ,మహేష్ , కృష్ణయ్య,అశోక్,జంగయ్య,అల్లాజీ, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

'బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా జరిపించాలి'

నవతెలంగాణ కందనూలు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బదిలీలు పదోన్నతులను ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జరిపించాలని ఎస్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మురళి నాగర్ కర్నూల్ శుక్రవారం జిల్లా విద్యాధికారి గోవిందరాజులను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు పైగా ఎనిమిది సంవత్సరాల కు పైగా ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్లకు నోచుకోగా నేడు రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు ప్రమోషన్లకు పచ్చ జెండా ఊపి ఉపాధ్యాయులకు కొంత ఊరట కలిగించినట్లు అయింది. ఈ సందర్భంగా బదిలీలలో కొంతమందికి దొడ్డిదారిన బదిలీలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటువంటి బదిలీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాగర్ కర్నూల్ పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ రెడ్డి మద్దిలేటి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్



గురువారం రాత్రి కల్వకుర్తి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాంత్ కుటుంబానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్యం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అంతకుముందు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వ్యక్తం చేశారు మృతుడి తల్లిదండ్రులను ఓదార్చారు. శ్రీకాంత్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ చైర్మన్ శ్రీశైలం సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి. వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

నవతెలంగాణ- బల్మూరు



మండల పరిధిలోని తోడేళ్ళగడ్డ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి నా వంతు సహాయంగా రూ.5లక్షలు విరాళం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ బిల్డింగ్ మరియు సీతారామపురం నుండి తెల్జీరిగుడిసెల వరకు బీటీ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జబ్బు రమేష్, గురుస్వామి, సుల్తాన్, పుల్లయ్య, మల్లేష్, విజయ్,గోవులు, లింగయ్య,పర్వతాలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి లక్షా 116 వేల విరాళం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



శ్రీశైల ఉత్తర ద్వారంగా ప్రసిద్ధిగాంచిన శ్రీఉమామహేశ్వర దేవస్థానంలో కొనసాగిస్తున్న నిత్యాన్నధానానికి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట వాస్తవ్యులు వనపర్తి శేఖరయ్య ధర్మపత్ని జయమ్మ వారి కుమారులు వేణుగోపాల్ ధర్మపత్ని కళ్యాణి, శ్రీనివాస్ ధర్మపత్ని స్వప్నలు 1 లక్షా 116 వేల రూపాయలు ఇచ్చి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారని ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి శేఖరయ్య తమ కుటుంబ సభ్యులతో క్షేత్రంలోని ఉమమహేశ్వర స్వామి అలాగే అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధి లో భాగంగా మా వంతు సహాయం అంటూ ముందుకు వచ్చి అన్నదానానికి ఒక లక్షా నూట పదహారు రూపాయలు ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవ తెలంగాణ- కందనూలు

ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యల గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది.పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్ గ్రామానికి చెందిన ఆకాష్(20), తండ్రి వెంకటయ్య ఇరువురూ నూతనంగా కొనుగోలు చేసిన ద్విచక్ర వాహనాన్ని రిజిస్ట్రేషన్ కోసం నాగర్ కర్నూల్ ఆర్టీవో కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ అనంతరం స్వంత గ్రామానికి తిరిగి వెళుతున్నారు.ఈ క్రమంలో కొల్లాపూర్ నుండి నాగర్ కర్నూల్ వైపు వస్తున్న పొట్టు తరలిస్తున్న ట్రాక్టర్ దేశిటిక్యాల గ్రామ శివారులో ఢీ కొట్టింది.దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఆకాష్ అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థుల అల్పాహారానికి 1985 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు 20వేల ఆర్థిక సాయం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. కురుమయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి 100శాతం ఉత్తీర్ణత పొందుటకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న తరగతులకు హాజరవుతున్న 200 మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని, దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతోఅందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్వ విద్యార్థులు అయిన ఖానాపురం నరేందర్ 12వేల500, శ్రీలేఖ హెూటల్ సుధాకర్ రెడ్డి 5వేల రూపాయలు, ఇరువెంటి వేణుగోపాల్ 2వేల500 అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్లాస్మేట్ క్లబ్ సంఘ ప్రతినిధులు రాఘవేందర్, కందురి లక్ష్మణ్, వీరాచారి, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, బిల్లకంటి రవికుమార్,సత్యనారాయణరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ఉపాద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్

నవ తెలంగాణ- కందనూలు

పట్టణంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అనేక మంది పేదలు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని పట్టణంలో పనులు ప్రారంభించి ఐదు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తున్నామని పేరుతో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే జీవోను రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు వేలాదిమంది పట్టణంలో జీవిస్తున్నారని వారికి కనీసం ఇంటి అద్దె కట్టలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ప్రభుత్వం ఇస్తానన్న మూడు లక్షల రూపాయల రుణాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి యాదయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత జిల్లా అధ్యక్షులు కాశన్న సిఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్ సహాయ కార్యదర్శి రామయ్యకేవీపీఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ రైతు సంఘం జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



.బంగారు తెలంగాణ కాదు అప్పుల తెలంగాణ : కాంగ్రెస్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ బడ్జెట్ సమావేశాలలో అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అబద్ధాలు చెబుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా మహిళా విభాగం సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ధనిక రాష్ట్రాన్ని కెసిఆర్ తప్పుడు నిర్ణయాలతో అప్పుల రాష్ట్రంగా మార్చాలని వారు ఆరోపించారు. తిరిగి ధనిక రాష్ట్రాన్ని పునర్నిర్మించ కావడానికి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో తెలంగాణలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 6వ తేదీ నుండి హదు సే హదు పేరుతో యాత్ర చేపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు పూర్తిస్థాయి స్వేచ్ఛ పిసిసి అధ్యక్షులు ఇచ్చారని వారు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో మా మహిళా విభాగం పనిచేస్తుందన్నారు. స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న అరాచక పాలనపై తిరుగుబాటు చేస్తామని కేసులకు భయపడమని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోడు భూముల విధానాలు పేదలకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కే తారక రామారావు ట్విట్టర్ వేదికగా పోస్టులు పెడితే పేదలకు ఏవి ప్రయోజనం లేదని ప్రజల యొక్క బాధలను స్వయంగా తెలుసుకోవాలని ఆమె సూచించింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వసంత ఇతర మహిళా విభాగం నాయకురాలు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం

నవతెలంగాణ -కల్వకుర్తి

ఇటీవల పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు మండిపడ్డారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ కు వ్యతిరేకంగా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే రంగాలకు ఈ ఏడాది బడ్జెట్లో కోత విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఆయనకు కావాల్సింది పేద ప్రజలు కాదని ఆదానీలు అంబానీలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏపీ మల్లయ్య, బాల్ రెడ్డి, బాలస్వామి, ఆంజనేయులు, గోపాల్, బాలయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ పరిజ్ఞానాన్ని వెలికితీయడం కోసమే 'సైన్స్ ఫెయిర్ '

నవతెలంగాణ- కోడేరు

గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులలో సైన్స్ పరిజ్ఞానాన్ని వెలికితీయడం కోసమే క్రై, బెంగళూరు మరియు ఎస్వికై ఆధ్వర్యంలో కోడేరు మండలంలోని మైలారం ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో వినూత్నంగా తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఎల్లపాగ మశయ్య, నాగర్ కర్నూల్ జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ ఏల్లేని లక్ష్మణరావు, మెంబర్ జంగిటివిష్ణు , ఎస్ఎంసి చైర్మన్ చైర్మన్ రామకృష్ణ, కాంప్లెక్స్ హెచ్ఎం నిర్మల, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఆంజనేయులు , మాజీ సర్పంచ్ దప్పు స్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి ప్రతిభను గుర్తించగా జడ్పీహెచ్ఎస్ ఎత్తము ప్రథమ బహుమతి గెలుపొందగా, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్.ఎస్ మైలారం గెలుపొందింది. పాల్గొన్న ప్రతి పాఠశాలలకు మెమెంటోలను అందించారు. అంతేకాక ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వికై కోఆర్డినేటర్ సి .తిరుపాలు, మండల కోఆర్డినేటర్ విజయమ్మ, ఆర్గనైజర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు .



' పోచమ్మ చెరువులో అక్రమ మోటార్లను తొలగించాలి '

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలో పోలేపల్లి గ్రామం పోచమ్మ చెరువుకు కొందరు రైతులు అక్రమంగా మోటర్లను వేసి నీటిని తొలగిస్తున్నారని ఆ గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బాలస్వామి కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఆర్థికంగా ఎదగాలని చేప పిల్లల పంపిణీ చేస్తూ గ్రామాలలో చెరువులలో పెంచుకొని వాటిపై జీవనాధారం కొనసాగిస్తున్నారని వారు కోరారు. కానీ నేటికీ కొందరు రైతులు దురుద్దేశంతోనే చెరువులోని అక్రమ మోటర్లు వేసి నీటిని తొలగిస్తున్నారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ అక్రమ మోటార్లను తక్షణమే తొలగించి మాకు న్యాయం చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలా నీటిని తొలగిస్తే చేప పిల్లల మృత్యువాత అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు సమీకృత అభివృద్ధి పథకం నేరుగావే ప్రమాదం ఉంటుందని తద్వారా మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోయే విధంగా ఉంటుంది కాబట్టి పోచమ్మ చెరువులో వెలిసిన అక్రమ మోటార్లను వెంటనే తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంఘం కోరారు. కార్యక్రమంలో మత్స్యకారుల డైరెక్టర్ ఎం శాంతయ్య అధ్యక్షులు బాలస్వామి బంగారయ్య పాల్గొన్నారు



"ఉపాధ్యాయుల అప్పీళ్ళను సమగ్రంగా పరిష్కరించాలి!

నవ తెలంగాణ- కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల్లో భాగంగా రెండు రోజులుగా నిర్వహించిన వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినప్పటికీ చాలా మంది ఉపాధ్యాయులు సీనియారిటీలో పొరపాట్లు తదితర సమస్యలు పరిష్కరించాలని చేసుకున్న అప్పీళ్ళను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని టియస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా.యం.శ్రీధర్ శర్మ డిఈవోని కోరారు. ఆ మేరకు వెరిఫికేషన్ కౌంటర్ల పరిశీలన చేసిన విద్యాధికారితో అన్ ట్రైన్డ్ డియస్సీ ద్వారా ఎన్నికైన ఉపాధ్యాయుల సర్వీసును ఉమ్మడిగా తేది 07-05-2005 నుండి పరిగణించాలని ప్రొవిజనల్ సీనియారిటీ జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ప్రకారం అన్ని జాబితాలు పూర్తి చేసి ప్రక్రియ సజావుగా పారదర్శకంగా పూర్తయేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డీఈవో ను కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు ఎ.చిన్నయ్య, యం.రమాదేవి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు జిల్లా పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్ జిల్లా కార్యదర్శులు ఆర్.రాంచంద్రు. ఆర్.లలితా బాయి, కె.శంకర్,ఆర్.లక్ష్మణ్, ఎల్.చందూ నాయక్, జి.బాల్ రాజు వి.లింగమయ్య శ్యామలయ్య, ఎల్లయ్య డి.నారాయణ, శ్రీరాం పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లివ్వాలి: సీఐటీయూ

నవతెలంగాణ- కందనూలు



పట్టణంలోని అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కాలనీలలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అనేకమంది పేదవాళ్ల ఇండ్లు లేక గుడిసెలలో రేకుల షెడ్యూల్లో జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాలం వచ్చిందంటే వీరి బతుకులు దుర్భరంగా ఉంటాయని అన్నారు ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడం విడ్డూరమని ఆయన విమర్శించారు అదేవిధంగా స్థలం ఉండి ఇంటిని నిర్మించుకోవడానికి 5 లక్షల రుణం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే చేసిన సందర్భంగా వచ్చిన వ్యక్తిగత దరఖాస్తులు తీసుకొని ఈనెల 6న జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు అశోక్ శివరాం,కేవీపీఎస్ నాయకులు సత్యం కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట్ సీఐనీ సస్పెండ్ చేయాలి : బీఎస్పీ

నవతెలంగాణ- కందనూలు

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శ్రీ.మనోహర్ ను కలిసి, అచ్చంపేట్ సీఐ అనుదీప్ పై ఫిర్యాదు చేశారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ నిన్న అచ్చంపేట్ పట్టణంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు - బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్పీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంగా రాస్తారోకో చేశారని తెలిపారు. రాస్తారోకో దగ్గర బిఎస్పీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించిన తర్వాత, సీఐ అనుదీప్ బిఎస్పీ నాయకులపై దురుసుగా ప్రవర్తించడాన్ని ఖండించారు. అచ్చంపేట్ డివిజన్ సీఐ, డిఎస్పీలు ప్రజల కోసం పని చేయడం లేదని, కేవలం ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు కార్యకర్తల్లా పని చేస్తున్నారని విమర్శించారు. అచ్చంపేట్ సీఐ అనుదీప్ ఎమ్మెల్యే అండ తనకు ఉందనే అహంతో వృత్తిపరంగా అడ్వకేట్లు ఐన బిఎస్పీ జిల్లా కార్యదర్శి బోనాసి రామచందర్, అచ్చంపేట్ ఇంచార్జ్ కొయ్యల శ్రీనుపై చేయి చేసుకోవడం దుర్మార్గం అన్నారు. అట్లాగే జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న అంగీ చించడాన్ని ఖండించారు. కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజు, ప్రధాన కార్యదర్శి కొత్త బాలు, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, మండలాల అధ్యక్షులు నాగేష్, రాంచందర్, నాయకులు రాజు, ఉమేష్, నాగార్జున, శేఖర్, వెంకటేష్, రామకృష్ణ, రమేష్, నాగరాజు, రాములు పాల్గొన్నారు.

బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం . : కాళ్ల నిరంజన్

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో, ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ ఓట్లప్పుడు బీసీ అని చెప్పుకునే ప్రధాని మోదీ హయంలో, బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆవేదన వ్యక్తం చేశారు, దేశ జనాభాగణన లో బీసీ కులాల గణన జరిపి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 2022, 23 ఆర్థిక సంవత్సరంలో. వికలాంగులకు కేటాయించిన 240 కోట్ల 39 లక్షల రూపాయల లో 196 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదన్నారు. ఈసారి వికలాంగుల సంక్షేమానికి 150 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించారని , పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ 3000 నుంచి 5 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ జిల్లా కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్ యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాసులు, పరమేష్ ,ఆంజనేయులు పాల్గొన్నారు.

11నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు : డీఈఓ

నవ తెలంగాణ- కందనూలు

విద్యాశాఖ ఆధ్వర్యంలో డ్రాయింగ్, టైలరింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని డీఈఓ గోవిందరాజులు శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లా కేంద్రంలో 4 కేంద్రాలు ఏర్పాటుచేయగా, డ్రాయింగ్ లోయర్ లో 371, డ్రాయింగ్ హైయర్ లో 241, టైలరింగ్ హైయర్ మరియు లోయర్ లో 160 మంది అభ్యర్థులు టెక్నికల్ కోర్స్ పరీక్షలకు హాజరుకానున్నారని డిఈవో తెలిపారు. అభ్యర్థులు ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉంటే నాగర్ కర్నూల్ డిఈఓ కార్యాలయంలో జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు ను సంప్రదించాలని ఆయన కోరారు.

పశు వైద్య శిబిరం విజయవంతం..

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పశువైద్య శిబిరం విజయవంతమైంది. గర్భకోశ వ్యాధుల నివారణ కొరకై పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు పశువైద్యాధికారి శ్యామ్ సుందర్ అన్నారు. రైతులు గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆడ దూడలకు బ్రూసెల్లోస్ టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మైసయ్య , సిబ్బంది నరేష్ రెడ్డి , నర్సింహా , శ్రీనివాస్ , తిరుపతయ్య ఫణిందర్ రెడ్డి, గోపాల మిత్రులు సాయిబాబా,బాలు మొగులయ్య , విజయేందర్ రైతులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

వెల్దండ : విశ్వకర్మల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మల వికాస్ యోజన పథకం ద్వారా వెనుకబడిన విశ్వబ్రాహ్మణులకు మేలుకు జరిగే ఆర్థిక సంక్షేమ పథకాన్ని పార్లమెంటులో ప్రకటించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కృష్ణయ్య చారి, పాండురంగ చారి, జంగా చారి, గెల్వల చారి,వెంకటాచారి, చెన్నయ్య చారి, రామాచారి, శ్రీనివాసులు చారి, సత్యనారాయణ చారి,రామకృష్ణ చారి, కృష్ణమాచారి, సత్య నారాయణ చారి,రామాచారి,నరేందర్,పసునోజు జగన్ చారి, పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి ఘన సన్మానం

నవ తెలంగాణ వెల్దండ



మాజీ మంత్రి ,జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన పురస్కరించుకొని వెల్దండ జడ్పీటీసీ విజితా ఆనంద్ రెడ్డి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనంద్ విజితా రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేద ప్రజలకు అండగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలలో పాల్గొని తెలంగాణ సాధించిన వారిలో వారు ఒకరయ్యారని ఆయనను కొనియాడారు.

మహేష్‌ను మోపతయ్య పరామర్శ

అచ్చంపేట : ఎస్సీ వర్గీకరణ పై బీజేపీ నిర్లక్ష్య వైఖరి విడాలని మహబూబ్ నగర్ లో చేసిన నిరసన కార్యక్రమంలో బిజెపి ఎమ్మార్పీఎస్ తోపులాట లో జంగంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఏంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బుక్కపురం మహేష్ కాలుకు దెబ్బ తగిలి మధ్యలో క్రాక్ వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అచ్చంపేట ఇంచార్జి డా. మోపతయ్య వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆయన వెంట తెలుగుదేశం నాయకులు కాశన్న, బాబు.ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సౌట కాశీం, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు మాచారం వెంకటేష్, కొయ్యల వెంకటయ్య, నవీన్, శివ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణంలో ఎమ్మెల్యే హాజరు

కల్వకుర్తి : కల్వకుర్తి మండల పరిధిలోని రామగిరి గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన సీతారాముల కళ్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన రామగిరి సీతారాముల కళ్యాణం లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు వివిధ పార్టీల నాయకులు ఈ కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

విజయ పాల డైరీ ప్రారంభం

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని చిన్నకారుపాముల గ్రామంలో శుక్రవారం ఫీల్డ్ సూపర్వైజర్ విష్ణువర్ధన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు విజయ పాల డైరీలో పాలు అమ్ముకోవడం వల్ల పేమెంటు డబ్బులు సరిగా అందుతాయని అదేవిధంగా పాడి రైతులకు జీవిత బీమా కూడా కల్పించామన్నారు. ప్రతి పాడి రైతు విజయ పాల డైరీలో పాలు అమ్ముకొని లబ్ధిని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాడి రైతులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కల్వకోల్ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి శుక్రవారం కల్వకోలు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు వినతి పత్రాన్ని అందజేశామని గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు . ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ వెంకటస్వామి ,రెండవ ఎంపిటిసి పూజల నరసింహ, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బంత్రోత్ శ్రీనివాసులు, బిజెపి నాయకులు పూజల నరసింహ ,గువ్వల వెంకటస్వామి ,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ రాము యాదవ్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి ,ప్రకాష్ ,సంఘముని కురుమయ్య, తలారి కొండల్, చక్రి ,సంగమూని వెంకటస్వామి, గిరి ప్రసాద్ ,బసవయ్య మెట్ల వంక స్వామి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చటమోని వెంకటస్వామి, కుమ్మరి మాణిక్యం ,సాకలి కురుమయ్య, అమ్మపల్లి నరసింహ, పుట్ట ఈశ్వరయ్య, రంగస్వామి, కేశవులు ,కే వెంకటస్వామి, ఎండి ఫిరోజ్ ఖాన్ ,ప్రదీప్ శెట్టి తదితరులు ఉన్నారు.

నేడు క్యాన్సర్ పై అవగాహన సదస్సు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



అచ్చంపేట నియోజకవర్గంలోని మహిళలందరికీ బిఆర్ఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం క్యాన్సర్ పై అవగాహన సదస్సును నిర్వహించా నున్నట్టు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పులియల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరారు.అచ్చంపేట పట్టణంలోని అంగిరేకుల శేఖరయ్య ఫంక్షన్ హాల్ లో హైదరాబాదు నుండి వొచ్చిన ప్రత్యేక వైద్య బృందంచే నిర్వహిస్తామని పెర్కొన్నారు.కావున నియోజకవర్గంలోని అందరూ మహిళలు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత సర్పంచులు, వార్డు మెంబర్లు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

నేడు పేటలో విద్యుత్ అంతరాయం

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ మహమ్మద్ రఫీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాలు సాయి విజయ్ కాలనీ, ఎస్పీ కార్యాలయం, హాజీకాన్ పేట, ఆర్డీవో కార్యాలయం, రవితేజ స్కూల్, పాత బస్టాండ్ ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి : ఆర్ఐ కృష్ణయ్య

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఐ కృష్ణయ్య అన్నారు. ఎస్పీ. ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ లో ఎంటీఓ ఆర్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పేట జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని అన్నారు. వాహనానికి జీపీఎస్ కనెక్ట్ చేయడం జరిగిందన్నారు. రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపరాదని సూచించారు. రోజు ఉదయం కంప్యూటర్ ఆధారంగా వాహనాల పెట్రోలింగ్ రూట్ ను చెక్ చేయడం జరుగుతుంద, లేనిచో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలి

నవతెలంగణ - ధరూర్

గద్వాల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సీఐటీయూ కార్మిక సంఘం ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రజా సంఘాల పోరాట సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ నర్మదా మాట్లాడుతూ పట్టణంలో సొంత ఇల్లు లేక ఇం టి జాగాలు లేక అద్దె ఇంట్లో గుడారాలలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారు అనేక మంది ఉన్నారన్నారు. ప్రధానంగా అసంఘటితరంగా కార్మికులు వ్యవసా య కూలీలు కాయకష్టం చేసుకుని నిరుపేదలు ఇల్లు ఇంటి స్థలం లేక వేలాది మంది చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి పెట్టుబడిదారులకు పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు వేలాది ఎకరాల భూ మిని మాత్రం దారతత్వం చేయడానికి చొరవ చూపుతున్నారని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని , డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి , జిల్లా నాయకులు ఘటన ఆంజనేయులు , తిరుపతన్న , వెంకటేశు పాల్గొన్నారు.



ఉండవల్లి : మండలంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు లేని వాళ్లకు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలనికేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనపాడు మండలంలోని ఇండ్లు లేని పేదల అందరికీ ఇంట్లో మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మూడు లక్షల సాయం ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్లో దళితులకు 20000 కోట్లు నిధులు కేటాయించాలని ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సాయం చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 9న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నకు తరలి రావాలని కోరారు. కార్యక మంలో సమస్యలపై సీనియర్ అసిస్టెంట్ సర్దార్ భాష వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు రాజు,సీఐటీయూ నాయకులు ఎండి మాలిక్ విసన్న తిమ్మప్ప మద్దిలేటి రంగన్న పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యాభివృద్ధిలో మార్పు తీసుకువచ్చేందుకు మన ఊరు మనబడికార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం జిల్లా కల్లెక్టరేట్ సమావేశం హాలులో మన ఊరు, మన బడి కార్యక్రమం పై విద్యాశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీ రింగ్, ఉపాధి హామీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద 24 పాఠశాలలను గుర్తించి 12 రకాల వసతులు కల్పించడం జరిగిందని , వాటిలో మూడు పాఠశాలలు ప్రారంభించామని, మిగతా 21 పాఠశాలలకు సంబంధించిన పనులు త్వరలో పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు అవసరమయ్యే పనులను పెండింగ్లో ఉంచకుండా 100% పనులు పూర్తి చేయాలన్నారు. మిగతా పాఠశాలలలో ఇంకా ఏ ఏ పనులు మిగిలి ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ క్రింద పాఠశాలలలో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి నివేదిక పంపాలన్నారు. జిల్లాలో 161 ప్రభుత్వ పాఠశాలలో 24 పైలెట్ ప్రాజెక్టులుగా గుర్తించిన పాఠశాలలోపనులు పూర్తి చేసి 3 స్కూల్స్ ప్రారంబించగా మిగతా 21 పాఠశాలల పనులు కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టైలెట్స్, రన్నింగ్ వాటర్, కలరింగ్ , అన్ని పనులు 100 శాతం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఇంజనీర్లు , డీఈలు గ్రామాలలో సర్పంచ్, హెడ్మాస్టర్ లతో మాట్లాడి పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో టెండర్లు అయి అగ్రిమెంట్ చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మంజూరైన సీసీ రోడ్ల కు సంబంధించి పనులన్నింటిని పూర్తి చేయించాలన్నారు. అంగన్వాడీ భవనాలు, హెల్త్ సబ్ సెంటర్ పనులు ఎంతవరకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఇఓ సిరాజుద్దీన్, పంచాయతీరాజ్ డిఇ రవీందర్, వివేక్ కౌశిక్ , ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీ చైర్పర్సన్

ఇటిక్యాల : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని కొండేరు గ్రామ పంచాయతి కార్యాలయం లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ్మాన్ని, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మాజీ ఎం పీ ఢిల్లీ అధికార ప్రతినిది మంద జగన్నాథంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ కంటి పరీక్షలు చేసుకోవాలని, అవసరమైన వారికీ రీడింగ్ అద్దాలు, ప్రిస్క్రిప్షన్ అద్దాలు సంబందిత ఆశాల ద్వారా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ అంధత్వాన్ని నివారించడానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మన ఊ రూ , మన బడి క్రింద చేప్పట్టిన పాఠశాలల పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. మాజీ ఎంపీ ఢిల్లీ అధికార ప్రతినిది మందాజగన్నాథం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం లో లేని కంటి వెలుగు కార్యక్రమం తెలంగాణా రాష్ట్రం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విజయ నాయక్, జిల్లా వైద్యాధికారి, డాక్టర్ శశికళ , ప్రోగ్రాం అధికారి స్రవంతి, జెడ్పీటీసీ హనుమంతు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి ,సర్పంచ్ ఈరన్న, గ్రామస్తులు, విద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



ధన్వాడలో..

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అమరేందర్‌రెడ్డి సూచించారు. ధన్వాడ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఈ యొక్క శిబిరానికి 120 నుంచి 150 మంది ప్రజలు వస్తున్నారని కంటి వెలుగు పరీక్ష వైద్య అధికారి డాక్టర్ అనురాధ ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు పేర్కొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : తిమ్మారెడ్డి

ఊట్కూర్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోలి విద్యార్థులకు కళాబృందం ఆధ్వర్యంలోబాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియో గించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహి ళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టిం గ్, చదువుపై శ్రద్ధ, అపరి చిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదిత ర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లా డుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని సూచించారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్‌తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదం డ్రులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాటలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, సర్పంచ్ రవీందర్ రెడ్డి, హెడ్మాస్టర్ జగన్నాథ రావు , సోషల్ వర్కర్ అజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన

ధరూర్ : గద్వాల వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ అన్నారు. గద్వాల జిల్లా ఎస్పీ కే. సృజన ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ కౌన్సిలింగ్ కేంద్రంలో వివిధ మండలాల్లో 22 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శివ కుమార్, రమేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్య ,వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించాలి

- జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్

మక్తల్ : తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 6న ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా, వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మక్తల్ మండలం పరిధిలోని జక్లేర్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తుందని కేవలం 2014బి 15 బడ్జెట్లో 10.89 శాతం నిధులు కేటాయించి తర్వాత నుంచి 2022 వరకు ప్రతి బడ్జెట్లో విద్యకు నిధులు తగ్గిస్తూ ఆరు శాతం నిధులు మంజూరు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక మునుపు విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని, విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయం చేస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ హామీలను నెరవేర్చాలని కోరారు. పొరుగు రాష్ట్రాలైనా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు ఢిల్లీ లాంటి రాష్ట్రాల్లో 25 శాతం పైగా నిధులు కేటాయిస్తూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటే మన రాష్ట్రం లో ఇలా ఆరు శాతం కేటాయిస్తూ మన రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోమని చెప్ప డం చూస్తుంటే సిగ్గుచేటని వాపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యారంగానికి 14 శాతం నిధులు కేటాయిస్తే త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేవలం సుమారు 6 శాతం మాత్రమే నిధులు కేటాయిస్తుండడం సరైనది కాద న్నారు. దాదాపు పది సంవత్సరా లపాటు విద్యారంగానికి నిధులు కేటాయించక పోవడంతో ఉస్మానియా యూని వర్సిటీ లాంటి అనేక యూనివర్సిటీలు నిధులు లేక కునారి ల్లుతున్నాయని, అంతేకాక విద్యార్థుల యొక్క స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.3500 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు తగిన ప్రణాళికను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు నాగరాజు, లక్ష్మణ్ ,సప్పటి చిన్న నరసింహ, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు కళ్లెం వేయాలి : కలెక్టర్

నారాయణపేట టౌన్ : ఇసుక అక్రమ రవాణాకు కళ్లెం వేయాలని పేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన శ్యాండ్ కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుకను మన ఇసుక మన వాహనం వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకునేటట్లు ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే అక్రమ ఇసుకను నివారించగలుగుతామని పేర్కొన్నారు. పేట జిల్లాలో ఇప్పటివరకు గృహ నిర్మాణాలకై చాలామంది ప్రజలు మన ఇసుక వాహనంలో బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. ఇసుకను బుక్ చేసుకున్న రోజు లేక మరుసటి రోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసుల సహకారంతో రెవెన్యూ సిబ్బంది కలిసి ఇసుకను ఇంకా కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే వర్కూర్, నాగిరెడ్డి పల్లి, లింగాల్ చెడ్ ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ట్రాక్టర్, టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలించే వారిపై జరిమానాలు కేసులు విధించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డీవో రామచంద్రనాయక్, డీఎస్పీ సత్యనారాయణ, మైన్స్ ఏడీ విజయకుమార్, గ్రౌండ్ వాటర్ ఈ ఈ పీ ఆర్, మాగనూర్ ,మక్తల్, ధన్వాడ, కొత్తపల్లి, తహసిల్దార్లు,సీఐలు, ఎస్సైలు ,ఆర్ఐలు పాల్గొన్నారు.

సామూహిక వివాహాల పత్రికలు అందజేత

తిమ్మాజీపేట : ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక వివాహాల మహోత్సవానికి రావాలని మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మండలంలోని గొరిట, కోడిపర్తి తదితర గ్రామాల్లో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ నెల ఫిబ్రవరి 12న జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జమున దంపతులు పేద ప్రజల పెళ్లిళ్లు నిర్వహించనున్నారు. ఈ పెళ్లి పత్రికలను గోరిటలో ని దేవాలయంలో పూజల నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేసి ఈ పెళ్లిళ్లకు ఇంటింటి నుంచి హాజరై జంటలను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్ర నాథ్ రెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆయా గ్రామల సర్పంచులు ఉమాదేవి , మురళీధర్ రెడ్డి నాయకులు స్వామి, రఘుమ రెడ్డి, బాలస్వామి, శ్రీశైలం , నాగయ్య , రాఘవ , మల్లారెడ్డి , నరేష్, బాల్ రెడ్డి పాల్గొన్నరు.

పత్తి తక్కువకు కొనుగోలు చేస్తున్నారని రాస్తారోకో

ఊట్కూర్ : పత్తిని తక్కువ ధరకు ప్రతి యజమాన్యం కొనుగోలు చేస్తున్నారని వీటికి నిరసనగా తిప్రస్ ప ల్లి గ్రామ సమీపంలో పత్తి మిల్ దగ్గర నారాయణపేట మక్తల్‌ప్రధాన రహదారిపై పత్తి రైతులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రోజుకు ఒక రేటుతో పత్తి మిల్ యజమాన్యం పత్తిని కొనుగోలు చేస్తున్నారన్నారు. గురువారం క్వింటల్ పత్తి ధర 7900 పలికిందని, శుక్రవారం 7700 కొనుగోలు చేస్తామని పత్తి మిల్ యజమాన్యం చెప్పటంతో ఒక్కరోజులో రూ. 200లు తగ్గిస్తారా అని రైతులు ప్రశ్నించడంతో మార్కెట్లో ధర తక్కువ ఉండడంతో తక్కువ ధర కొనుగోలు చేస్తున్నామని పత్తి మిల్ వారు చెప్పడంతో రోజుకు ఒక ధర కొనుగోలు చేస్తారా అని రైతులు ప్రశ్నించారు. పేట నుంచి మక్తల్ కు వెళ్లే డీఎస్పీ రైతులతో మాట్లాడుతూ విషయం తెలుసుకొని రాస్తారోకోను క్లియర్ చేయించారు. అనంతరం మక్తల్ సీఐ పత్తి మిల్ యజమాన్యంతో మాట్లాడి గురువారం ప్రతి యజమాన్యం కొనుగోలు చేసిన ధరకే ఈ రోజు పత్తి కొనుగోలు చేయించారని రైతులు పేర్కొన్నారు.

గ్యాస్ సిలిండర్ల పట్టివేత

ధరూర్ : అక్రమంగా నిల్వ చేసి, బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రేవతి తెలిపారు. సివిల్ సప్లయ్ శాఖ డీటి కేశవ్ ఆధ్వర్యంలో గురువారం సివిల్ సప్లయ్ అధికారులు కేటిదొడ్డి మండల కేంద్రంలోని ఓ ఇంట్లో సోదాలు నిర్వహించగా అక్రమంగా నిల్వ ఉంచిన 10 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అక్రమ నిల్వలపై అధికారులకు అందిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఒకో సిలిండర్ బ్లాక్‌లో రూ.1280కు విక్రయిస్తున్నారని ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించి సీజ్ చేసినట్లు డీఎస్‌ఓ తెలిపారు. ఈ దాడులో డీటి కేశవ్ ల్గొన్నారు.

భూ నిర్వాసితుల ముందస్తు అరెస్టు

గట్టు : అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండడంతో శుక్రవారం చిన్ననపల్లి రిజర్వాయర్ ఐదు గ్రామాల భూ నిర్వాసితుల రైతులు అసెంబ్లీ ముం దుకు వెళ్లి అసెంబ్లీ ముందు ధర్నా చేస్తున్నారని తెలుసుకొని ముందుగానే రైతులను గట్టు మండల పోలీస్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన ఎస్సై పవన్ కుమార్ ఆదేశాల మేరకు రిజర్వాయర్ దగ్గరికి వచ్చి భూనిర్వాశిత కమి టీ సభ్యులను, రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. 376 రోజులుగా సమ్మె చేస్తున్న ఐదు గ్రామాల భూనిర్వాశిత రైతులు తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని కాకుండా తెలంగాణ రైతులకు కూడా వ్యతిరేకం, జోగులాంబగద్వాల జిల్లాలో రిజర్వాయర్ సమ్మె కొనసాగుతుందని ఐదు గ్రామాల రైతులు పేర్కొన్నారు.

డంపింగ్ ఇసుక సీజ్

నవతెలంగాణ - ధన్వాడ

గోటూరు గ్రామ సీవారులో డంపింగ్ చేసిన ఇసుకను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ధన్వాడ తాహసీల్దార్ నాగలక్ష్మి మైనింగ్ అధికారి రమేష్ ఆధ్వర్యంలో డంపింగ్ చేసిన ఇసుకను సీజ్ చేయడం అక్రమంగా జేసీబీతో ఇసుకను డంప్ చేస్తుండగా రెవెన్యూ సిబ్బంది ఆ స్థలాన్ని చేరుకొని ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి హిటాచి సీజ్ చేసినట్లు తెలిపారు. ధన్వాడ మండలాకి హిటాచి తీసుకువచ్చినట్లు తెలిపారు.

నాలుగు టిప్పర్ల పట్టివేత

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మట్టిమొరం తరలిస్తున్న నాలుగు టిప్పర్లను సీఐ పట్టుకొని పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన టిప్పర్ల వారి వివరాలు ఉట్కూరు మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన ఎడవల్లి హనుమంతు, శాసనపల్లి గ్రామానికి చెందిన నందు ఆనంద్, పేటకు చెందిన బైరం కొండ లాలప్ప, పేటకు చెందిన కురువ మొగలప్పలవి అని తెలిపారు. అనుమతులు లేకుం డా టిప్పర్ల ద్వారా రాత్రి సమయాలలో జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న కొండారెడ్డిపల్లి చెరువు నుంచి మురారి పట్టణానికి తరలిస్తున్న సమయంలో పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. అనంతరం ఎమ్మార్వో కు టిప్పర్లను అప్పజెప్పారు .

ఉదారతను చాటుకున్న రిపోర్టర్ రామాంజనేయులు

నవతెలంగాణ - ధరూర్

జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వెళ్లే ప్రధాన రోడ్డుపై చాలా రోజుల నుంచి రోడ్డు ఎక్కువగా గుంత పడడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. దీంతో వాహనదారులు చాలాసార్లు బైకుపై ఫ్యామిలీతో వెళ్తున్న వాళ్లు కూడా స్కిడ్ డై అక్కడ కింద పడ్డాడు. ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఉదారతను చాటుకొని సొంత డబ్బులతో ట్రాక్టర్ ద్వారా మట్టిని తీసుకువచ్చి గుంతను స్వయంగా పూడ్చిన రిపోర్టర్ రామాంజనేయులుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ - ధరూర్

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ , ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు హలీంపాషా , హరీష్ కోరారు. యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని, పెరిగిన ధరల కనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలన్నారు. స్కూల్ కాలేజీలో గురుకులంలో చదివి విద్యార్థులకు విషపూరితమైన భోజనం అందించడం ద్వారా విద్యార్థులు తీవ్ర అవస్థకు గురవుతున్నారు. కార్యాక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పెరు కృష్ణ , ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి జమ్మిచెడు కార్తీక్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజపేట కోళ్ల అంజి జిల్లా కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

ధరూర్ : దళిత బంధు నిరుపేద దళితులకే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు జోగులమ్మ గద్వాల జిల్లా కలెక్టర్ క్రాంతి కుమార్‌కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు బల్గిరి హుస్సేన్ మాట్లాడుతూ పేద దళితులకు దళిత బంధు గతంలో దూరమైందని అధికార పార్టీ నాయకులకి నాయకులు ప్రజాప్రతినిధులు ఇచ్చుకున్నారని కనక అధికారులు దళిత బంధు నిరుపేద దళితులను గుర్తించి నిరుపేద దళితులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి మీ సమస్యలను తీసుకపోతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాదిగరాజు, శేఖర్ మాదిగ ప్రవీణ్ కిరణ్, ఆకాష్ , మధు ,సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

ఎస్సీలకు ఉచిత కరెంటు అమలు చేయాలి

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గాలకు 101 యూనిట్ నుంచి 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో తాహసీల్దార్ వీర భద్ర కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్లో ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షలు నుంచే ఐదు లక్షలు పెంచాలన్నారు. ఈనెల 9న జరిగే మహాధర్నకు నాయకులు , ప్రజలు కదలి రావాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు , నరసింహ పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మ జాతర ఉత్సవ సందర్భంగా గ్రామంలోని జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని పండుగలు జాతరలు సహజమని, ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి గొడవలు లేకుండా ఆటలు ఆడాలని సూచించారు. టీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు అంగ డి బసవరాజ్. శ్రీనాథ్. అమ్రేష్. సర్పంచ్ జీవమ్మ ఉప సర్పంచ్ ఇంజమ్మ ఎంపీటీసీ బుజ్జమ్మ. జట్ల నర్సింలు. చెప్పరాసే తిమ్మప్ప. పెద్ద నరసప్ప. గుంతకల్లు తిమ్మప్ప. టీ తిమ్మప్ప. గురుపాద నాయుడు. గట్టు చిన్న తిమ్మప్ప. ఎం. రమేష్. మలబద్ద ఆంజనేయ. మాల తిమ్మప్ప. గట్టు శివప్ప. నెక్కి నరసప్ప. నెక్కి జుట్టు తిమ్మప్ప. గురు బుడ్డన్న. నాగలదిన్నె నర్సింలు. కుమ్మరి జమ్మన్న. ఈడిగి రామన్న. బై .నాగరాజు పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

ఉండవెల్లి : మొక్కలు ఎండిపోకుండా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రమణ రావు సూచించారు. శుక్రవారం జల్లాపురం మనపాడు రోడ్ల వెంబడి మొక్కలకు నీళ్ల పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మానపాడు మండలంలోని 44వ జాతీయ రహదారి వెంబడి హరితహారం కింద నాటిన మొక్కలకు ప్రతి శుక్రవారం వాటర్ డే గా పాటించి కచ్చితంగా నీళ్ల పోయాలన్నారు. మొక్కలేని ప్రాంతంలో సరి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్

ధరూర్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జరిగిన సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కదవేరుగు రాజానర్సు కుమారుని వివాహ వేడుకల్లో గద్వాల మున్సిపల్ చైర్మన్ బీయస్ కేశవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు టీ.శ్రీను కృష్ణ, డి.ఇ ఇంతియాజు తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఎన్నిక

నర్వ : మండలంలోని కుమార్ లింగంపల్లి, కల్వల, రాయికోడు తదితర గ్రామాల్లో మండల అధ్యక్షుడు ఎం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. మండలంలో బీజేపీ బలోపేతానికి నూతన బూత్ కమిటీలను ఎన్నుకున్నట్లు మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో బూత్ కమిటీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ బలోపేతానికి ఒక సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురువ సత్యం గారు , జిల్లా ఉపాధ్యక్షులు వావిళ్ల రవికుమార్ రెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అయ్యన్న , జిల్లా బీజేపీ నాయకులు వావిళ్ళ నరేందర్ రెడ్డి , అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ మరియు బీజేవైఎం మండల అధ్యక్షులు రైచూర్ శ్రీనివాస్ రెడ్డి గారు , మండల ఉపాధ్యక్షులు రాంపురం నరసింహ గారు నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాక్ ఈమెయిల్‌కు స్పందించండి

కందనూలు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు సాధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని నాగర్ కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ అభ్యసకుల సహాయకేంద్రం సమన్వయకర్త షేక్ ఖాజబీ తెలిపారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న, పూర్వ విద్యార్థులకు నాక్ నుంచి ఈ మెయిల్ వస్తుందని ఆ ఈ మెయిల్స్కు తక్షణం స్పందించాలని సూచించారు. అందులో 20 ప్రశ్నలతో కూడిన ఈ మెయిల్ వస్తుందని విద్యార్థులు కనీసం రెండు రోజులకు ఒకసారి ఈ-మెయిల్ చూసుకోవాలని కోరారు. యూనివర్సిటీ అందించే సేవలకు విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు నాక్ ప్రశ్నావళిని ఈమెయిల్ ద్వారా పంపుతుందని ఈ మెయిల్ అందుకున్న విద్యార్థులు ఆ ప్రశ్నలకు తగిన జవాబులు గుర్తించి. తిరిగి పంపాలని తెలిపారు, ఇంగ్లీషులో 20 ప్రశ్నలు ఉంటాయని, ఆయా ప్రశ్నలకు కింద ఉన్న సమాధానాల్లో ఒక దాని పైన క్లిక్ చేశాక సబ్మిట్ పై క్లిక్ చేయాలని సూచించారు, విద్యార్థులకు ఎటువంటి అను మానాలు ఉన్న అభ్యాసక సహాయ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. నాక్ నుండి విడతల వారీగా విద్యార్థులకు ఈమెయిల్ వస్తాయని, క్రమం తప్పకుండా ఈమెయిల్స్ చూస్తూ ఉండాలని తెలిపారు, వివరాలకు అభ్యాసక సహాయ కేంద్రంలోని చరవాణి ద్వారా 7382929779 సమాచారం తెలుసుకోవాలని తెలిపారు.